teluguislam.net



# హదీసు వివరాల సంక్షిప్త బోధన

హదీస్ : ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి పలుకు లేదా ఆయన ఎదుట ఆయన అనుమతి పొందిన పలుకు లేదా కార్యం.

హదీసు ఐదు రకాలు:

**1. మర్ఫూ 2. ముతవాతిర్ 3. మౌఖూఫ్ 4. మఖ్తూ 5. అహద్.**

1. మర్ఫూ: ఏదైనా హదీసును ప్రవక్తగారి సహాబీ (సహచరుడు) ప్రవక్త గారి పేరుతో సహా తెలిపితే అది మర్ఫూ అవుతుంది.

2. ముతవాతిర్: ఒక హదీస్ యొక్క ఉల్లేఖకుల సంఖ్య ప్రతికాలంలోను అత్యధికంగా ఉండి వారు అసత్యం పలుకలేనంత అధిక్యతలో ఉంటే ఆ హదీస్ ముతవాతిర్ అవుతుంది.

3. మౌఖూఫ్: ఎవరైనా సహాబీ ప్రవక్తగారి ప్రస్తావన లేకుండానే ఏదైన హదీసు తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపరిచినా అది మౌఖూఫ్ అవుతుంది.

4. మఖ్తూ : ఎవరైనా తాబీ ఈ (ప్రవక్తగారి సహచరుని శిష్యుడు) ప్రవక్త మరియు సహాబీని ప్రస్తావించకుండా ఏదైనా హదీస్ తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది "మఖ్తూ" అవుతుంది.

5. ఆహాద్: ఒక హదీసును పేర్కొనే వారి సంఖ్య ముతవాతిర్‌ను పేర్కొనే వారి సంఖ్యకంటే తక్కువగా ఉంటే అటువంటి హదీసులు ఆహాద్ అనబడతాయి.

## ఆహాద్ ఆరు రకాలు:

**1. మష్హూర్, 2. అజీజ్, 3. గరీబ్, 4. మఖ్బూల్, 5. గైర్ మఖ్బూల్, 6. జయీఫ్.**

1. మష్హూర్: ఒక హదీసును పేర్కొనేవారు ప్రతి కాలంలోను ఇద్దరికంటే ఎక్కువగా ఉంటే అది మష్హూర్ అవుతుంది.

2. అజీజ్: ఒక హదీస్‌ను పేర్కొనేవారు ఏ కాలంలోనైనా కనీసం ఇద్దరుంటే అది అజీజ్ అవుతుంది.

3. గరీబ్: ఒక హదీస్‌ను పేర్కొనే వారు ఏ కాలంలోనైనా ఒక్కరే ఉంటే అది గరీబ్ అనబడుతుంది.

4. మఖ్బూల్: ఒక హదీస్‌ను పేర్కొనేవారి సత్యసంధత ఆమోదితమై ఉంటే ఆ హదీస్ మఖ్బూల్ అనబడుతుంది.

5. గైర్ మఖ్బూల్: ఒక హదీసును పేర్కొనేవారి సత్యసంధత అనుమానాస్పదంగా ఉంటే ఆ హదీస్ గైర్ మఖ్బూల్ అనబడుతుంది.

6. జయీఫ్ : ఏదైనా హదీస్ సహీహ్ మరియు హసన్ హదీసుల నియమాలకు తగనిదై ఉన్నా, హదీస్ పేర్కొనేవారి వరుస నుండి ఏ ఒక్కరైనా

లోపించినా లేదా హదీస్ పేర్కొనేవారిలో ఎవరైనా నిందితుడు ఉన్నా అటువంటి హదీస్ జయీఫ్(బలహీనమైనది) అనబడుతుంది.

## హదీస్ మఖ్బూల్ రెండు రకాలు: 1. స్వహీహ్, 2. హసన్.

**1. స్వహీహ్:** ఒక హదీస్‌ను పేర్కొనే వారు నమ్మదగినవారు, దైవభక్తి గలవారు, విశ్వసించ దగినవారు, మంచి జ్ఞాపకశక్తి గలవారై ఉంటే ఆ హదీస్‌ను పేర్కొనే విధానం పరంపరగా ఉంటే ఆ హదీస్ స్వహీహ్ అనబడుతుంది.

**2. హసన్:** ఏదైనా హదీస్‌ను పేర్కొనే వారు నమ్మదగినవారు, దైవభక్తి గలవారు, విశ్వసించన వారై ఉండి, వారు జ్ఞాపకశక్తి గలవారై ఉండి జ్ఞాపకశక్తి అంత బాగా లేకపోతే ఆ హదీస్ హసన్ అనబడుతుంది.

## స్వహీహ్ ఏడు రకాలు:

1. హదీస్ గ్రంధకర్తలైన బుఖారీ మరియు ముస్లిం ఇద్దరు పేర్కొన్న హదీస్. దీన్ని ముత్తఫఖున్ అలైహ్ అంటారు. ఇది సర్వసత్య ఉత్తమ హదీస్ అవుతుంది.
2. ఒక్క బుఖారీ మాత్రమే పేర్కొన్న హదీస్.
3. ఒక ముస్లిం (హదీస్ గ్రంధకర్త ముస్లింగారు) మాత్రమే పేర్కొన్న హదీసు.
4. ఒక హదీసు బుఖారీ మరియు ముస్లిం ఇద్దరి నిబంధనల ప్రకారం దాన్ని వారిద్దరు తప్ప ఇతరులు పేర్కొంటే దాని స్థానం నాల్గవది.
5. ఇక హదీస్ బుఖారీ నిబంధనల ప్రకారం ఉండి, బుఖారీ కాక వేరే ముహద్దిస్(హదీసు వేత్త) ఎవరైనా పేర్కొంటే అది ఐదవ స్థానానికి చెందినదవుతుంది.
6. ఒక హదీస్ ముస్లిం నిబంధనల ప్రకారం ఉండి, దాన్ని ముస్లిం గాక వేరే హదీసువేత్త ఎవరైనా పేర్కొంటే అది ఆరవ స్థానానికి చెందినదవుతుంది.
7. బుఖారీ మరియు ముస్లిం తప్ప ఇతర హదీసు వేత్తలు బలపర్చి పేర్కొన్న హదీసు గైర్ మఖ్బూల్ మరియు జయీఫ్ ఒకే రకంలో పేర్కొనబడతాయి. అది ఏడు రకాలు.

**1. ముఅల్లఖ్:** ఒక హదీసును పేర్కొనే వారి కాల పరంపరలో ప్రారంభదశలోని వారు లుప్తం చేయబడితే అది ముఅల్లఖ్ అనబడుతుంది.

**2. మున్ఖతఅ:** ఏదైనా ఒక హదీసును పేర్కొనేవారి కాలపరంపరలో ఒకరు లేదా ఒకని కంటే ఎక్కువ మంది వివిధ దశల నుండి లుప్తం చేయబడితే ఆ హదీస్ మున్ఖతఅ అనబడుతుంది.

**3. ముర్సల్ :** ఏదైనా హదీస్‌ను పేర్కొనే వారి కాలపరంపరలో చివరి వారిని లుప్తం చేస్తే అనగా సహాబా గారి ప్రస్తావన లేకుండానే హదీస్ పేర్కొంటే అది ముర్సల్ అవుతుంది.

4. ముఅజల్ : ఏదైనా హదీస్‌ను పేర్కొనే వారి కాలపరంపరలో మధ్య నుండి కనీసం ఇద్దరు లేదా ఎక్కువమంది గుప్తం చేయబడితే అది ముఅజల్ అవుతుంది.

5. మౌజూఅ : ఏదైనా హదీసును పేర్కొనేవాడు హదీసుల విషయంలో అసత్యం పలుకు వాడని చూపించబడితే అతను పేర్కొనే వచనం హదీసె మౌజూఅ అనబడుతుంది.

6. మత్రూక్ : ఎవరైనా హదీసులను పేర్కొనేవాడు అసత్యం పలుకువాడని తెలుసుగాని హదీసుల విషయంలో అతను అసత్యం పలకటం నిరూపణ కాకపోతే అతను పేర్కొనే హదీస్ మత్రూక్ అవుతుంది.

7. ముస్కర్ : ఎవరైనా హదీస్‌ను పేర్కొనేవాడు వెట్టిగలవాడు లేదా దురాచారి లేదా హదీసులను కల్పించి పలికేవాడైతే అతను పేర్కొనే హదీస్ ముస్కర్ అవుతుంది.

# పారిభాషిక పదాలు

1. సిహీహ్ : స్వచ్ఛ సత్య హదీసులు గల గ్రంథం. ఉదా: ఖుర్‌ఆన్ షరీఫ్ తర్వాత స్థానం స్వచ్ఛ సత్య ప్రవచనాల్లో బుఖారీకే దక్కుతుంది. తర్వాత ముస్లిం పేరు వస్తుంది. కాబట్టి స్వహీహైన్ అంటే స్వచ్ఛసత్య అధారపూరిత హదీసులు గల రెండు గ్రంథాలు బుఖారీ మరియు ముస్లిం.

2. సిహాహె సిత్తా: సత్య హదీసులు గల ఆరు గ్రంథాలు: బుఖారీ, ముస్లిం, అబూదావూద్, తిర్మిజీ, నసాయి, ఇబ్నెమాజా. వాటిలో అధిక హదీసులు సత్యస్వచ్ఛ మైనవి. కాబట్టి మొదటి రెంటితో పాటు చివరి నాలుగు కూడా స్వహీహ్ అనబడతాయి.

3. జామిఅ : ఇస్లాం యొక్క సర్వాంశాలు (విశ్వాస విషయాలు, ఆదేశాలు, తఫ్సీర్, స్వర్గం, నరకం) సమకూర్చబడిన గ్రంథం జామియా అనబడుతుంది. ఉదా: జామిఎ తిర్మిజీ.

4. సునన్ : ఇస్లాం యొక్క ఆదేశాచారాలు మాత్రమే పేర్కొనబడిన గ్రంథం సునన్ అనబడుతుంది. ఉదా: సునన్ -ఏ- అబీదావూద్.

5. ముస్నద్ : సహాబీలు పేర్కొన్న హదీసులు వారి పేర్ల వరుసక్రమంగా పేర్కొనబడిన గ్రంథం ముస్నద్ అనబడుతుంది. ఉదా: ముస్నద్ అహ్మద్.

6. ముస్తఖ్రజ్: ఒక గ్రంథంలో పేర్కొనబడిన హదీసులను వేరే ఆధారాలతో పేర్కొంటే ఆ వేరే ఆధారాలు గల హదీసుల గ్రంథాన్ని ముస్తఖ్రజ్ అంటారు. ఉదా: ముస్తఖ్రజ్ లిల్ ఇస్మాయిల్ అలల్ బుఖారీ.

7. ముస్తద్రక్ : ఒక హదీసు గ్రంథకర్త తాను నియమించిన నిబంధనల ప్రకారం ఉన్న కొన్ని హదీసులను తన గ్రంథంలో పేర్కొనక పోయినా వేరే గ్రంథకర్త వాటిని పేర్కొంటే అతని గ్రంథం ముస్తద్రక్ అనబడుతుంది. ఉదా: ముస్తద్రక్ హాకిమ్.